# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU


# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 16-01-2024**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2024-01-16 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2024-01-17 | 2024-01-18 | 2024-01-19 | 2024-01-20 | 2024-01-21 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 30.5 | 30.6 | 30.2 | 29.8 | 30.4 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 18.0 | 17.7 | 18.1 | 18.6 | 18.3 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 88 | 87 | 85 | 88 | 85 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 57 | 60 | 58 | 54 | 60 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6 | 5 | 5 | 6 | 6 |
| గాలి దిశ (డిగ్రీ) | 110 | 120 | 120 | 120 | 110 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 3 | 3 | 4 | 4 | 3 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో పొడి వాతావరణం నెలకొని వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 29-31 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 17-19 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం వేరుశనగలో ఆకుముడత ఆశించే అవకాశం వుంది. నివారణగా క్వినాల్ ఫాస్ 2.0 మి.లీ. లీ.నీటికి చొ.న. పిచికారి చేయాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుతం కనిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుతున్నందున వరిలో అగ్గి తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా బీమ్ 0.6 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వేరుశనగ పంటలో పొగాకు లద్దె పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా • పొగాకు లద్దె పురుగు గ్రుడ్డు మరియు లార్వా దశలను ఏరి నాశనం చేయాలి. • ఎకరాకు 4 ఫిరోమోన్ ఎరల చొ.న. పొలంలో అక్కడక్కడా వుంచి పురుగు ఉధృతిని గమనించాలి. • పొలంలో ఎకరాకు 20 చొ.న. పక్షి స్థావరాలను ఏర్పరచాలి. • ఎన్.పి.వి. ద్రావణాన్ని ఎకరాకు 200 ఎల్.ఇ. చొ.న పంట పై పిచికారి చేయాలి. • పురుగు ఉధృతిని బట్టి థయోడికార్బ్ 1 గ్రా. లీ. నీటికి (లేక) నొవల్యురాన్ 1 గ్రా. లీ. నీటికి లేక ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.2 గ్రా. లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వరిలో ఆకుముడత ఆశించేందుకు అవకాశం ఉన్నందున నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. (లేదా) అసిఫేట్ 1.5 మి.లీ./ లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం కనిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గి మంచుతో కూడిన చల్లని వాతావరణం వున్న ప్రాంతాలలో వరిలో అగ్గి తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా ట్రైసైక్లాజోల్ 0.6 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| చెఱకు | • ప్రస్తుతం చెరకు నాట్లు వేస్తున్న రైతులు ఎకరాకు కావలసిన 3 కళ్ళ ముచ్చెలను 300 లీ. నీటిలో 150 గ్రా. కార్బెండిజెం మరియు 600 మి.లీ. మలాథయాన్ కలిపిన ద్రావణంలో 15 నిమిషాలు ముంచి నాటుకోవాలి. |
| కంది | • ప్రస్తుతం కంది మరియు ఇతర అపరాలు పూత దశలో ఉన్నందున మారుకా మచ్చల పురుగు, శనగ పచ్చ పురుగు మరియు ఇతర కాయ తొలుచు పురుగులు ఆశించకుండా గ్రుడ్డు దశలోనే వేప నూనె 5 మి.లీ. + 1 గ్రా. సబ్బు పొడి (లేక) 5 శాతం వేప గింజల కషాయం (5% NSKE) (లేక) క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. + డి.డి.వి.పి. 1 మి.లీ./లీ. నీలికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మామిడి | • కనిష్ఠ ఉష్ణోగ్రతలు ఇంకా సరిపడనంతగా తగ్గి అనుకూల వాతావరణం ఏర్పడనందున మామిడిలో పూత ఆలస్యమవుతున్న దృష్ట్యా రైతులు క్రింది సూచనలు పాటించగలరు. 1) ఇంకా మామిడిలో పూత మొదలవ్వని తోటల్లో నీటి తడులు ఇవ్వరాదు. 2) మల్టీ-కె 10 గ్రా. + అర్కా మాంగో స్పెషల్ 5 గ్రా. (లేక) మల్టీ-కె 10 గ్రా. + బోరాన్ 1 గ్రా. /లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | • ప్రస్తుతం టమోట పంటలో అక్కడక్కడా సూది పురుగు ఆశించి ఉన్నందున ఎకరాకు 10 చొ.న లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా వుంటే కోరాజెన్ 0.4 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |